## మాచరమట్ల లో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ

కపిలేశ్వరపురం మండలం, మాచరమట్ల గ్రామ ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించే దిశగా వాటర్ ప్లాంట్ నిర్మాణానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు గారు బుధవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, వివిధ సంస్థల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఓఎన్‌జీసీ వారి సహకారంతో సీఎస్ఆర్ నిధులు రూ.11.30లక్షల వ్యయంతో ఈ వాటర్ ప్లాంట్ ను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. ఓఎన్‌జీసీ వారు సీఎస్ఆర్ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయిన అనంతరం మాచరమట్ల గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి కొనసాగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుడాల జయబాబు, కపిలేశ్వరపురం మండల టీడీపీ అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, జుత్తుగ శ్రీనివాసరావు, గుత్తుల శ్రీను, జుత్తుగ మల్లిఖార్జునరావు, మామిడిశెట్టి మోహన్, గొడవర్తి సత్యనారాయణ, వనుం వెంకన్న, కోన భగవాన్, అడపా సత్తిబాబు, అడపా రామకృష్ణ, సాక శ్రీను, త్రిపురశెట్టి నాని, దానేటి భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.